CAREERINDIA



AISSE - 2017-18

King Scheme - Board Exam - 2018 March

TELUGU

Marks: 80

---

**భాగం - ఎ** **5×2=10 మార్కులు**

**1.క్రింది గద్యాన్ని చదివి, దాని దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులను ఎన్నుకొని వ్రాయండి**

i.శ్రీనాథుడు రచించిన గ్రంథాలేవి?

(అ) కాశీఖండం, భీమఖండం, శివరాత్రిమహత్మ్యం, హరవిలాసం

ii.శ్రీనాథుడు ఎవరి సమకాలికుడు?

(అ)పోతన సమకాలికుడు

iii.శ్రీనాథుడు తన హరవిలాస కావ్యాన్ని ఎవరికి అంకితమిచ్చాడు?

(ఆ)అవచి తిప్పయ్యశెట్టికి

iv.శ్రీనాథునికి గల బిరుదు ఏది?

(ఇ)కవిసార్వభౌముడు

v.శ్రీనాథుడు ఏకాలంలోనివాడు?

(అ) 1385-1470 మధ్యకాలం

***ఒక్కొక్క జవాబుకి 2 మార్కులు***

**భాగం - బి**

**క్రింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ వ్రాయండి. 5 మార్కులు**

1.స్థలం, తేది- 1/2 సంబోధన 1/2 చిరునామా 1/2 సంతకం 1/2

***విషయాను గుణంగా వ్రాస్తే - 2 మార్కులు**

***వాక్య నిర్మాణం, అక్షర దోషాలు లేకుండా వ్రాస్తే - 1 మార్కు**

విషయ వివరణ : తెలుగు భాష గొప్పదని, ఆగష్టు 29వ తేది తెలుగు భాషాదినోత్సవం జరుపుకున్నామని, ఆ రోజు పద్యపఠన పోటీలు, కథలు, కవితలు, వ్యాసరచనపోటీలు జరిగాయని ముఖ్య అతిథిగా తెలుగు (కవి) పండితులు పిల్చి సత్కరించారని ఇత్యాది విషయాలు. "దేశభాషలందు తెలుగు లెస్స"-

**3.క్రింది వాటిలో ఏదేని ఒకదానిని గురించి రెండు వందల పదాలకు మించకుండా వ్యాసం వ్రాయండి.** **8 మార్కులు**

* శీర్షికా ప్రకటన - 2 మార్కులు (ఉపోద్ఘాతం) ప్రత్యేకముగా హెడ్డింగ్ పెట్టకపోయిన ఫర్వాలేదు

www.careerindia.com

* విషయవిశ్లేషణ - 3 మార్కులు
* ఉపసంహారం - 12 మార్కులు
* జాతీయాలు ఉపయోగిస్తూ, సరియైన భావంతో వాక్యనిర్మాణం చేసినచో - 2 మార్కులు (అక్షరదోషాలు లేకుండా)

1.వార్తా పత్రికలు 2.విజ్ఞానయాత్రలు

3.విద్యార్థులు-సంఘసేవ 4.వాతావరణకాలుష్యం

**భాగం - సి** **4 మార్కులు**

**4.క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సరియైన సమాధానం ఎన్నుకొని వ్రాయండి**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| సురుచి | రతార | కాకుసు | మశోభి | నభోంగ | ణభూమి | గాలమ |

1. (ఈ) చంపకమాల ( ఏ వృత్తం) - 1
2. (ఆ) న జ భ జ జ జ ర ( గణాలు) - 1
3. ఆ 11 (యతిస్థానం) - 1
4. ఇ 21 (అక్షరాలు) - 1

**5.అలంకారాలు** **2 మార్కులు**

i. ఓ కృష్ణానీ కీర్తి -------

(అ) ఉపమాలంకారం

ii. ఒక వస్తువు యదార్ధ స్థితిని మించి వర్ణించుట

(ఆ) అతిశయోక్తి అలంకారం

**సరైన జవాబు వ్రాసినచో - 2 మార్కులు**

**6.పడ్వాదులు పరమగునపుడు ---------------------------- 4×1=4 మార్కులు**

i.ఇ, పడ్వాది సంధి

ii.త్రికములనగా (అ) ఆ ఈ ఏ

iii.క్రింది వానిలో రుగాగమసంధికి చెందిన ఉదాహరణ

ఇ) పేదరాలు

iv.గసడదవాదేశ సంధి సూత్రం

ఇ)"ప్రథమమీది పరుషములకు గసడదవలు బహుళముగానగు"

**సరియైన సమాధానం గుర్తించినచో 4 మార్కులు**

www.careerindia.com

CAREERINDIA



**7.సమాసాలు సరియైన సమాధానం ఎన్నుకొని వ్రాయుము.2 మార్కులు**

i.సమాసంలోని మొదటి పదం సంఖ్యావాచకమైతే

ఆ) ద్విగుసమాసం

ii.అన్నదమ్ములు అనే పదం ఏ సమాసానికి చెందిన ఉదా:-

అ) ద్వంద్వసమాసం

**8.జాతీయాలకి అర్థం సొంత వాక్యప్రయోగం 2×2=4 మార్కులు**

i.తామర తంపర - సమృద్ధిగా, విరివిగా, ఎక్కువగా

ii.ఆణిముత్యం - శ్రేష్ఠము, విలువైనది

iii.అడుగున పడిపోవు - కనుమరుగు, క్షీణించుపోవు

iv.అందె వేసిన చేయి - నేర్పరి, నైపుణ్యం

జాతీయార్థానికి - 1 మార్కు, సొంత వాక్యానికి - 1 మార్కు

**9.క్రింది వాటిలో రెండు సామెతలకు అర్థాలు 2×1=2 మార్కులు**

i.గోటితో పోయేదానికి గొడ్డలెందుకు: - చిన్న సమస్యను పెద్దది చేయుట

ii.చల్లకు వచ్చిముంతదాచినట్టు: - మొహమాటం

iii.చూసి రమ్మంటే కాల్చి వచ్చినట్లు: - చెప్పిన పనితోపాటు చెప్పనది కూడా సమర్థవంతంగా చేయడం.

iv.తంతే బూరెల బుట్టలోపడ్డట్లు: - అదృష్టం కలిసిరావడం

సరైన అర్థం వ్రాసినచో 1 మార్కు

**10.క్రింది పదాలకు పర్యాయపదాలు 2×1=2 మార్కులు**

పసిడి: - (ఇ) స్వర్ణము, పైడి

ముఖం:- (ఇ) వదనము, ఆననము

సరియైన సమాధానం గుర్తించినచో - 1 మార్కు

**భాగం - డి**

**11.క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి 4 మార్కులు**

i.**అమరావతి సాంస్కృతిక వైభవం:-**

1.దేశచరిత్రలోనే కాక ప్రపంచచరిత్రలో విశిష్ఠస్థానం

2.రాజధానినగరం: - తొలి తెలుగు శాసన ఫలకం

3.పవిత్రప్రదేశం: - గౌతమ బుద్ధుడు, బౌద్ధగురువు దలైలామా బుద్ధుని ధాతువులను నిక్షేపించిన మహాచైత్యం.

4.విశ్వవిద్యాకేంద్రం: - ఆచార్యనాగార్జునుడు సంచరించాడు. బౌద్ధవిశ్వవిద్యాలయం.

www.careerindia.com

5.అమరారామం: - శ్రీకృష్ణదేవరాయలు అమరేశ్వరుణ్ణి దర్శించాడు.

ఈ విధంగా ప్రాచీన రాజధాని నగరంగా, గౌతమబుద్ధుడు నడయాడిన పవిత్ర ప్రదేశంగా, శిల్పకళా కేంద్రంగా, విద్యాకేంద్రంగా అమరారామంగా, బౌద్ధ, జైన, శైవమతాలు ఆదరణ పొందిన ప్రదేశం. ఇత్యాది విషయాలు వ్రాసినచో.

**2.చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి కారణాలు వివరించండి?**

* సామాజిక అభివృద్ధిలో, సామాజిక మార్పుల్లో స్త్రీలభాగస్వామ్యం.

* స్త్రీలచేసిన పోరాటాలు, ఉద్యమాలు, రాణించిన రంగాలు

* మొదటి సారి చదువుకున్న స్త్రీలు, వితంతువివాహం చేసుకున్న సాహసస్త్రీలు, ఉద్యమాలు చేసి జైలుకి వెళ్ళిన స్త్రీలు.

* మొదటి తరం డాక్టర్లు, శాస్త్రవేత్తలు, విద్యాధికులు, సంగీత నృత్యకారులు, నాటకం సినిమా, రేడియో వంటి రంగాల్లో ఉన్న స్త్రీలను పరిచయం చేస్తూ సంపాదకులు తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదని చెప్పకతప్పదు. సంపాదకులు పడిన శ్రమ మంచి ఫలితాన్ని ఇచ్చింది. దాంతో చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలిగింది.

*** సరియైన జవాబు వ్రాసి ఈ అంశాలకు మరికొన్ని విషయాలు పాఠం నుండి గ్రహించి వ్రాస్తే, 3 మార్కులు భాషా వాక్యనిర్మాణం 1/2 మార్కు, అక్షరదోషాలు లేకుండా వుంటే 1/2 మార్కు ఇవ్వవచ్చు.**

**12.క్రింది ప్రశ్నల్లో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు వ్రాయండి 2మార్కులు**

i.జానపదుడు తన పట్టణం మిత్రుణ్ణి పల్లెటూరుకు ఎందుకు రమ్మని ఆహ్వానించాడు?

1.రాత్రిపూటద చేనుగట్టు మీద నుంచి చూస్తే ఆకాశంలో నక్షత్రాలు మెరుస్తూ-----

2.చల్లనిగాలికి పైరు చేయి ఊగుతూ ఆనందాన్ని కల్గిస్తాయని.

3.తన మిత్రుడివంటి ఆర్ధహృదయుడు పల్లెటూళ్ళు వచ్చి ఇక్కడ పడే కష్టాలను కష్టాలు తొలగిపోతే పల్లెటూళ్ళు మానవ సంఘానికి ఇవ్వగల ఆనందం చూస్తే ఎప్పటికైనా మంచిదని తనకోసం వెలగపళ్ళు, నారింజ పళ్ళు, కురిడీలు ఉంచానని వచ్చి తీసుకొని వెళ్ళమని మిత్రుణ్ణి పల్లెటూరుకి రమ్మని ఆహ్వానించాడు.

ii.చిత్రగ్రీవం ఏ వయస్సులో ఏమేం చేయగల్గింది?

* పుట్టిన 2వరోజు నుండి చిత్రగ్రీవం తన తల్లోతండ్రో గూటికి వచ్చిన ప్రతిసారీ తన ముక్కుతెరచి బంటిని బంతిలా ఉబ్బించేది.

* మూడ వారాల వయస్సునపుడు, చీమని పొడిచి చంపింది.

* ఐదో వారానికి మూకుళ్ళలో నీరు తాగింది. ఆహారం సంపాదించే ప్రయత్నం చేసేది.

* మరో రెండు వారాలు గడిచేటప్పటికి చిత్రగ్రీవం ఎగరడం నేర్చుకున్నది.

**ప్రతి పాయింటుకు 1/2 మార్కు**

**4 పాయింట్లు వ్రాసినచో 2 మార్కులు**

**13.క్రింది వాటిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు 2×3=6 మార్కులు**

**1.''అమరావతి అద్భుతమైన శిల్పకళలకు కాణాచి''**

(పాఠం పేరు, దేని నుండి గ్రహింపబడినది. రచయిత పేరు, వివరణ)

కవి పరిచయం: - 1 మార్కు సందర్భం: - 1 మార్కు అర్థం: - 1 మార్కు

**పరిచయం:-**

ఈ వాక్యం అమరావతి పాఠంలోనిది.

**సందర్భం :-**

అమరావతిలో అశోకుడు నిర్మించిన మహాబౌద్ధస్తూపానికి ఆచార్యనాగార్జునుడు మహాప్రాకారాన్ని నిర్మించాడు అమరావతి శివారు ప్రాంతంలో మెకంజీ చెల్లాచెదరుగా పడివున్న అద్భుత శిల్ప సంపదను గుర్తించారని తెలుపు సందర్భంలోనిది.

**భావం: -**

అమరావతి స్తూపం ఉన్నతదశలో ఉన్నప్పుడు బౌద్ధభిక్షువుల వేలాది దీపాలు వెలిగించేవారట అంతేకాక శిల్పసంపదతోను ప్రకాశించేది. అందుకే కళలకు కాణాచి అయ్యిందని భావం.

**2.వరిచేలో నీరు పడ్డది నీరు రావాలి**

**పరిచయం:-**

ఈ వాక్యం 'బోయి భీమన్న' రచించిన ''జానపదునిబాబు''

**సందర్భం:-**

మిత్రునికి లేఖ వ్రాయలేక పోవడానికి కారణం చెబుతున్న సందర్భంలోనిది.

**భావం:-**

తన మిత్రునికి లేఖ వ్రాస్తుండగా కోటయ్య అనేరైతువచ్చి వరికుప్ప వేసిన చేలోకి కాలువనీరు చేరుతోందని, నువ్వు రావాలని అందువలన మిత్రుడికి వ్రాయవలసిన లేఖ ఆలస్యం అయింది. (బతుకు తెరువు కోసం సాగే జీవన పోరాటం)

**3.సత్సంగతి కంటెలోకమందు మేలేదియులేదు**

**కవిపరిచయం:-**

ఈ వాక్యం పరవస్తు చిన్నయసూరి రచించిన నీతిచంద్రికలోని మిత్రలాభం నుండి గ్రహింపబడిన ధన్యుడులోనిది.

**సందర్భం: -**

చూడా కర్ణుడు వీణా కర్ణునితో చెప్పిన మాటలు విని హిరణ్యకుడనే ఎలుక పై మాటలు

www.careerindia.com

CAREERINDIA



పలికిన సందర్భంలోనిది.

**భావం:-**

మంచి మిత్రులతో స్నేహం కంటె ఈ లోకంలో మేలు మరొకటి లేదని పై వాక్యానికి భావం.

**4.సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపుదొరకదు**

**కవి పరిచయం:-**

ఈ వాక్యం ఓల్గా, వసంత, కల్పనా సంపాదకత్వంలో వెలువడిన మహిళావరణం అనే గ్రంథం నుండి గ్రహింపబడినది.

**సందర్భం: -**

రచయిత్రులు మహిళలను ఇంటర్వ్యూలు చేసినపుడు, చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన కల్గిన సందర్భంలోనిది.

**భావం: -**

ఏరంగంలో చూసిన పురుషాధిక్యత కనబడుతోంది. స్త్రీలు జగన్నాథ రథచక్రాలు కిందపడి నలిగిపోతున్నారు. చరిత్రనిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు లభించడం లేదు అని అర్థం.

**14.క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి 7 మార్కులు**

మా సర్దారుడు ------------------ దాల్మి సారింపుమీ.

ప్రశ్నపత్రంలో కేవలం ప్రతిపదార్థం అడిగాడు కావునా.

**అన్వయక్రమం - 1 మార్కు, పదవిచ్ఛేదం - 1 మార్కు, అర్థము - 5 మార్కులు**

కవి : - గడియారం శేషశాస్త్రి, పాఠం:- మాతృభావన

**ప్రతిపదార్థము:-**

మా సర్దారుడు = మాసైన్యాధిపతి (శూరుడు)
తొందరన్+పడి = త్వరపడి, వేగిరపడి
అసత్ = చెడ్డదైన
మార్గంబునన్ = పద్ధతిలో (దారిలో)
పోయెన్ = నడచినాడు
ఈదోసంబున్ = ఈ అపరాధమును (తప్పును)
కని = తెల్సుకొని, పరిశీలించి
నొచ్చుకోకు = బాధపడకు (ము)
ఇప్పుడు+ఏ = ఇప్పుడే (ఈసమయమునే)
నినున్ = నిన్ను
గృహంబు = నీ ఇంటికి

www.careerindia.com

CAREERINDIA



చేర్చుదున్ = చేరుస్తాను

నాసైన్యంబును = నాసేనను

తోడ+కాన్ = సహాయముగా

పనిచెదన్ = పంపింతును

నా+తల్లి+కాన్ = నాతల్లివలె

తోడు+కాన్ = సోదరివలె

దోసిళ్లన్ = అంజలిఘటించి సగౌరవముగా

నడిపించుదున్ = నీ నేత్రాల యందు

తార్మిన్ = క్షమ (ఓర్పును)

సారింపుమీ = ప్రసరింపజేయుము!

**భావం:-**

మా సర్దారు తొందరపాటు వల్ల జరిగిన ఈ దోషానికి బాధపడకు. నిన్ను ఇప్పుడే నీ ఇంటికి చేరుస్తాను. నా సైన్యాన్ని తోడుగా పంపిస్తాను. నాతల్లిగా భావించి నిన్ను దోసిళ్ళపై నడిపిస్తాను. నీ కన్నుల్లో సహనాన్ని నిలుపుము అని హైందవ స్త్రీతో శివాజీ పలికినాడని భావము.

11.తన దేశంబు -------- భక్తచింతామణీ!

కవి: - వడ్డాది సుబ్బరాయకవి, పాఠం:- శతకమధురిమ

**ప్రతిపదార్థము:-**

భక్తచింతామణీ = భక్తులకు కోరికలను ఇచ్చు మణివంటివాడా!

దేవా = ఓపరమాత్మా!

తానున్ = తాను

తన = తన యొక్క

దేహ+ఆత్ములన్= శరీరమును, మనస్సును

సదా = ఎల్లప్పుడూ

ఏ+తెఱంగున = ఏవిధముగా ప్రేమించునో

అట్లు = అదేవిధముగా

తనదేశంబున్ = తన స్వదేశమును

స్వభాషన్ = తన మాతృభాషను

నైజమతమున్ = స్వమతం, జాతిని

అస్మత్ = మన యొక్క

సత్+ఆచారముల్= మంచి సంప్రదాయాలను

ప్రేమించి = అభిమానించి

www.careerindia.com

CAREERINDIA



తత్ = ఆ వాటి యొక్క

ఘనతా = గొప్పతనము యొక్క

అవాప్తికిన్ = పొందుటకు

సాధనంబులు+అగు=ఉపకరణములైన

సత్+కార్యమ్ములన్=మంచి పనులను

చేయన్+కా = చేయుటకు

అనువు+ఔ = తగినదైన

బుద్ధి = తెలివిని

ప్రజకున్ = జనులకు

ఒసంగుము+ఈ= కలుగజేయుము!

**భావం:-**

భక్తులకు పాలిట చింతామణియైన ఓస్వామీ! ఎవరైనా తన శరీరాన్ని, ఆత్మను ఎట్లా అభిమానిస్తాడో. అలాగే తన దేశాన్ని తన భాషను, తన మతాన్ని, ఆచారాన్ని కూడా అభిమానించేటట్లు, వాటి ఔన్నత్యానికి సాధనాలైన మంచి పనులను చేసేటట్లు తగిన బుద్ధిని ప్రజలకు ప్రసాదించమని భావము.

**15. క్రింది వానిలో ఒక ప్రశ్నకు - జవాబు వ్రాయండి 4 మార్కులు**

i.మాతృభావన ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని వివరించండి?

**విషయ వివరణ - 3 మార్కులు, భాష భావవ్యక్తీకరణ నైపుణ్యం - 1 మార్కు**

డాక్టర్ గడియారం వేంకట శేషశాస్త్రిగారు శివాజీ వ్యక్తిత్వాన్ని అద్భుతంగా చిత్రీకరించారు.

భారతీయ సంస్కృతి: - హిందూ మతం పట్ల గౌరవం, సంప్రదాయల పట్ల గౌరవం శివాజీ ఎక్కువ, తోటివారిపట్ల ప్రేమాదరాలతో మెలిగేవాడు. ఇతర మతస్తులను గౌరవించేవాడు. తన సైనికులుగాని, అధికారులుగానీ తప్పు చేస్తే సహించేవాడుకాదు.

స్త్రీల విషయంలో శివాజీ ప్రత్యేక శ్రద్ధ చూపించేవాడు. పరస్త్రీలను కన్నతల్లిగా భావించేవాడు. యవన దేశపు స్త్రీ పట్టె బందీగా సోన్ దేవుడు తీసుకురాగా ఆగ్రహాన్ని ప్రదర్శించాడు. స్త్రీలు పుణ్యదేవతలనీ వారిని అవమానించడం మన హిందూ సంప్రదాయంకాదని చెప్పాడు. సోన్ దేవుడు తన తప్పును తెల్సుకొని క్షమించమని అడిగినపుడు మన్నించిన శాంత స్వభావుడు. స్త్రీలను అవమానించినవారు వంశంతో సహనాశనమయ్యారని వివరించాడు.

ii.కోపం కారణంగా వ్యాసుడు కాశీనగరాన్ని శపించాలనుకున్నాడు కదా! “కోపం - మనిషి విచక్షణను నశింప జేస్తుంది” అని అంశం:-

1.కోపం మనిషిలోని వివేకాన్ని, విచక్షణని పోగొట్టి ఉద్రేకం కల్గిస్తుంది. ఆసమయంలో తామేం చేస్తున్నారో తెలియక ఒళ్ళు మరచి ప్రవర్తిస్తారు అన్న విషయాన్ని పాఠం ఆధారంగా రాయాలి.

www.careerindia.com

CAREERINDIA



**16.క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి 2×3=6 మార్కులు**

**పాఠం పేరు: - 1/2 మార్కు, కవిపేరు: - 1/2 మార్కు, సందర్భం:- 1 మార్కు**

**వివరణ:- 1 మార్కు**

i.వెన్నెల వెల్లి పాల్కడలి వ్రేకదనంబున బేర్చి దిక్కులన్

**కవిపరిచయం:-**

పాఠం పేరు: - వెన్నెల, కవి:- ఎఱ్ఱన, కాలం: - 14వ శతాబ్దం

**సందర్భం: -**

దిక్కులనే కొమ్మలతో వెలుగులీనే చుక్కల పూవులతో ఆకాశం పెద్ద చెట్టులాగా కనిపిస్తున్నదని కవి వర్ణించిన సందర్భములోనిది.

**భావం: -**

పాలకడలి గర్భం నుంచి పుట్టిన వెన్నెల ఉప్పెనలా విజృభించిన దిక్కులన్నీ ముంచెత్తింది అని అర్థం.

ii.వనితా రత్నంబులీభవ్య హైందవ భూజంగమ పుణ్యదేవతలు

**కవిపరిచయం: -**

ఈ వాక్యం గడియారం వేంకట శేషశాస్త్రి రచించిన శ్రీశివభారతం తృతీయాశ్వాసం నుండి గ్రహింపబడిన 'మాతృభావన'లోనిది.

**సందర్భం: -**

విజయగర్వంతో మత్తులో చెలరేగి నీప్రాణానికి నీవే ఆపద తెచ్చుకుంటావా! అని సోన్ దేవుని మీద కోపంతో స్త్రీల గురించి చెప్పు సందర్భములోనిది.

**భావం: -**

మెరుపు తీగ లాంటి యవన స్త్రీని భక్తి గౌరవాలతో చూస్తూ అమ్మా! స్త్రీలు శుభప్రదమైన ఈ హైందవ భూమిపై సంచరించే దేవతలని శివాజీ పలికెను.

iii.బలిచక్రవర్తి ఇంటివాకిలా అన్నట్లున్నది

**పాఠం:** - సముద్రలంఘనం, కవి:- అయ్యలరాజురామభద్రుడు

**సందర్భం: -**

హనుమంతుడు పైకెగరగానే అతడి పిక్కల నుండి వెలువడిన పెద్దగాలికి సముద్రం రెండు పాయలుగా చీలిందని కవి వర్ణించిన సందర్భంలోనిది.

**భావం: -**

పాతాళం బలినివాస స్థలం. హనుమంతుడు సముద్రంపై వేగంగా ఎగురుతూ ఉంటే వచ్చిన గాలికి సముద్రము చీలి, ఆ పాతాళలోకంలోని బలి ఇంటి వాకిలి తెరచు కున్నట్లుందని అర్థం.

www.careerindia.com

CAREERINDIA



iv.మనిషి కను విచ్చినప్పుడే వాని అందచందాలు చవిగొన్నాడు.

**పాఠం పేరు:** - మాణిక్యవీణ, కవి:- విద్వాన్ విశ్వం (1915-1987)

**సందర్భం:** -

శాస్త్ర సాంకేతిక ప్రగతితో సమానంగా సామాజిక జీవనశైలి ఎదగడం లేదని, సగటు జీవి జీవనం ఇంకా పాతాళంలోనే ఉందని కవి భావన.

**భావం:** -

మనిషి కళ్ళు తెరవగానే తన చుట్టూ ఉన్న ప్రకృతి అందాన్ని చూసి పరవశించాడని భావం.

**17.ప్రశ్న - జవాబులు (ఉపవాచకం)** **2×4=8**

**విషయానికి - 3 మార్కులు, భాషకు-1 మార్కు**

1.రామలక్ష్మణులు విశ్వామిత్రయాగాన్ని రక్షించిన వృత్తాంతం

1.విశ్వామిత్రుడు దశరథుని వద్దకు వచ్చి యాగరక్షణార్థం శ్రీరాముని పంపించమని అడగడం.

2.గురుసేవ (రాముడు విశ్వామిత్రునికి సేవలు చేయడం)

3.తాటకివధ (తాటకిని చంపిన విధానం)

4.యాగరక్షణ - ఈ అంశాలను తెలియచేస్తూ సంఘటనలను వివరిస్తూ జవాబు ఉండవలెను.

2.రామలక్ష్మణులు సీతను అన్వేషిస్తూ పంపా సరస్సు తీరానికి చేరిన వృత్తాంతం.

మారీచుని చంపి ఆశ్రమానికి వచ్చిన శ్రీరామునికి సీత కనిపించకపోవడం, సీతను వెతుకుతూ వెళుతుంటే దారిలో రక్తంతో తడిసిన జటాయువు కనిపించి రావణుడు సీతను అపహరించిన విషయం తెలపడం, కబంధుని కథ, శాపవిముక్తుడైన కబంధుడు సీతాదేవి దొరికే ఉపాయం చెప్పటం శబరి ఆశ్రమం సందర్శించడం ----- ఈ విధంగా పంపా తీరాన్ని చేరుకోవడం.

3.రావణుణ్ణి చంపి శ్రీరాముడు పట్టాభిషిక్తుడై రాజ్యాన్ని పాలించిన విధానాన్ని తెలపండి

యుద్ధంలో రావణ సంహారం, విభీషణుని పట్టాభిషేకం, విభీషణుడు సీతను పల్లకీలో రాముని వద్దకు తీసుకుని రావడం, రాముడు సీతను స్వీకరించడానికి నిరాకరించడం సీత అగ్నిప్రవేశం, సీతారాములు పుష్పక-విమానంలో నంది గ్రామం చేరుకోవడం పెద్దలందరి ఆశీస్సులతో శ్రీరామపట్టాభిషేకం అంగరంగవైభవంగా జరగడం, శ్రీరాముడు ప్రజలను కన్నబిడ్డలవలె చూడటం------- మొదలగు అంశాలను తెలుపుతూ జవాబు ఉండవలెను.

4. రాముడు తండ్రిమాట నిలబెట్టడంకోసం వనవాసానికి బయలుదేరడం ప్రజలు రాముణ్ణి విడిచిపెట్టలేక కొంతదూరం రావడం, తమసానది సమీపంలో నిద్రిస్తున్న ప్రజలను వదిలి ముందుకు సాగిపోవడం, గుహుని స్వాగతం, నదిని దాటించడం ప్రజలకు అందుబాటులో ఉందని ఆశ్రమవాసానికి అనువైన చిత్రకూటం అనే పవిత్రమైన పర్వతప్రదేశానికి చేరుకోవటం....... ఈ అంశాలను వివరిస్తూ సమాధానం ఉండవలెను.

www.careerindia.com